# ఆంధ్రాలో ఈస్ట్ ఇండియా కంపెనీ పాలన, 1857 సిపాయిల తిరుగుబాటు

1. 1857 సిపాయిల తిరుగుబాటు కాలంలో ఢిల్లీలో చివరి మొగల్ చక్రవర్తి?

**జ: బహదూర్ షా II**

2. పోర్చుగీసు నావికుడు 'వాస్కోడిగామా' 1498లో భారతదేశ పశ్చిమ తీరంలోని 'కాలికట్' చేరాడు. అప్పటి కాలికట్ రాజు? **జ: జమోరిన్**

3. పోర్చుగీసువారు 'గోవాను' ఎప్పుడు ఆక్రమించారు? **జ: క్రీ.శ. 1510లో**

4. భారతదేశంలో తమ వ్యాపార అవసరాల కోసం 'నీలి నీటి విధానం' (Blue Water Policy) పద్ధతిని ప్రవేశపెట్టిన పోర్చు గీసు గవర్నర్? **జ: డీ అల్మిడా**

5. పోర్చుగీసు వారు మచిలీపట్నంలో వర్తక స్థావరాన్ని ఏర్పరచుకున్న సంవత్సరం?

**జ: క్రీ.శ. 1670**

6. హాలెండ్ ప్రభుత్వ సహాయంతో 'నెదర్లాండ్స్ యునైటెడ్ ఈస్టిండియా కంపెనీని డచ్చి వారు ఎప్పుడు స్థాపించారు? **జ: 1602లో**

7. 1611లో ఆంగ్లేయులకు మచిలీపట్నంలో వర్తక స్థావరాలను ఏర్పాటు చేసుకోవ డానికి అనుమతినిచ్చిన మొదటి గోల్కొం డ సుల్తాన్? **జ: మహమ్మద్ కులీ కుతుబ్‌షా**

8. క్రీ.శ.1613లో 'ఈస్టిండియా కంపెనీ'కి సూరత్‌లో శాశ్వత వర్తక స్థావరం ఏర్పర్చు కోవడానికి ఫర్మానా జారీ చేసిన మొగల్ చక్రవర్తి? **జ: జహంగీర్**

9. 'ఇంగ్లాండ్ రాజు జేమ్స్-I' 1615లో జహంగీర్ ఆస్థానానికి 'రాయబారిగా' ఎవరిని పంపాడు?

**జ: సర్ థామస్ రో**

10. మద్రాస్‌ను 'ప్రెసిడెన్సీగా' ఏ సంవత్సరం లో మార్చారు?

**జ: క్రీ.శ. 1684లో**

11. క్రీ.శ. 17వ శతాబ్దంలో భారతదేశంలో 'లా కంపెనీ డెస్ ఇండీస్' ఎవరు స్థాపించారు?

**జ: ఫ్రెంచివారు**

12. కంపెనీ పాలనా కాలంలో ఆంధ్ర దేశంలో 'నౌకా నిర్మాణ పరిశ్రమగా' ఏ ప్రాంతం ప్రసిద్ధి పొందింది?

**జ: కోరింక (కోరంగి)**

**(తూర్పు గోదావరి జిల్లా)**

13. ఈస్టిండియా కంపెనీ పాలకులు 'మగ్గాల పై' ఏ పన్ను విధించేవారు?

**జ: మొతుర్ఫా సుంకం**

14. ఈస్టిండియా కంపెనీ పాలకులు చేనేత తదితర వృత్తుల వారికి జీతాలు ఏ రూపంలో చెల్లించేవారు?

**జ: పగోడాలు**

15. క్రీ.శ.17వ శతాబ్దంలో 'యానాం'లో నౌకా శ్రయాన్ని నిర్మించినవారు?

**జ: ఫ్రెంచివారు**

16. కాకినాడ, భీముని పట్టణాల్లో మొదట వర్తక స్థావరాలు ఏర్పాటు చేసినవారు?

**జ: డచ్చివారు**

17. 'పద్మనాభ యుద్ధం' ఎవరి మధ్య జరిగింది?

**జ: ఆంగ్లేయులు- పూసపాటి విజయనగర రాజుల మధ్య**

18. 'చెన్నపట్టణం స్వదేశీయ సంఘం', 'క్రీసెంటు' అనే ఆంగ్లవార పత్రికను స్థాపించినవారు?

**జ: గాజుల లక్ష్మీనరసు చెట్టి**

19. 'సిపాయిల తిరుగుబాటు' మొదట ఎక్కడ ప్రారంభమైంది? దానికి నాయకత్వం ఎవరు వహించారు?

**జ: మీరట్‌లో, భక్తఖాన్**

20. 'ది సిపాయ్ మ్యూటినీ అండ్ ది రివోల్ట్ ఆఫ్ 1857' ఎవరు రచించారు?

**జ: ఆర్.సి. మజుందార్**

21. భారతదేశంలో ఆంగ్లేయుల అధికారాన్ని సుస్థిరం చేసిన యుద్ధం?

**జ: బక్సార్ యుద్ధం**

22. క్రీ.శ. 1792లో 'శ్రీరంగ పట్నం' ఒప్పందం ఎవరి మధ్య జరిగింది?

**జ: మైసూర్ టిప్పు సుల్తాన్ – ఆంగ్లేయులు**

23. 1891లో 'నాగపూర్'లో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్‌కు అధ్యక్షత వహించిన వారు? **జ: పి.ఆనందాచార్యులు**

24. 'మద్రాసు మహాజన సభ'ను పి.ఆనందా చార్యులు, జి.యన్. అయ్యర్, వీరరాఘవా చారి ఎప్పుడు స్థాపించారు?

**జ: 1884లో**

25. 1923లో కాకినాడలో జరిగిన 'భారత జాతీయ కాంగ్రెస్ వార్షిక సమావేశానికి అధ్యక్షత వహించినవారు?

**జ: మౌలానా మహమ్మద్ అలీ**

26. భారతదేశ స్వయం పరిపాలనా అవకా శాలను పరిశీలించడానికి 'సైమన్ అధ్యక్ష తన ఏర్పడిన

కమిషన్' భారత్‌లో ఎప్పుడు పర్యటించింది?

**జ: 1928లో**

27. సైమన్ కమిషన్ పర్యటనకు వ్యతిరేకంగా మద్రాస్‌లో నాయకత్వం వహించినవారు?

**జ: టంగుటూరి ప్రకాశం పంతులు**

28. 1928లో ఏర్పడిన 'ఆంధ్ర రాష్ట్ర సంపూర్ణ స్వరాజ్య లీగ్' అధ్యక్షుడు?

**జ: బులుసు సాంబమూర్తి**

29. ఆంధ్రాలో 'గాంధీజీ' తొలిసారిగా ఎప్పుడు పర్యటించారు?

**జ: 1919 ఏప్రిల్ 1న**

30. గాంధీజీ ప్రారంభించిన ఉప్పు సత్యా గ్రహంలో పాల్గొన్న ఆంధ్రుడు?

**జ: ఎర్నేని సుబ్రమణ్యం**

31. 'విక్టోరియా మహారాణి' ఈస్టిండియా కంపెనీ పరిపాలన రద్దు ప్రకటన ఎప్పుడు చేశారు? **జ: 1858 నవంబర్ I**

32. 'కాకినాడ మున్సిపాల్టీ' ఎప్పుడు ఏర్ప డింది? **జ: 1866లో**

33. గోదావరి నదిపై 'ఆనకట్ట నిర్మాణం' పూర్తైన సంవత్సరం? **జ: 1847**

34. యంత్రశక్తితో పత్తిని శుభ్రపరిచే యంత్రా గారం 1874లో ఆంధ్రాలో తొలిసారిగా ఎక్కడ నెలకొల్పారు? **జ: ఆదోనిలో**

35. రాజమండ్రిలో ప్రభుత్వ కళాశాలను ఎప్పుడు ఏర్పాటు చేశారు? **జ: 1853లో**

36. కాకినాడలో 'పిఠాపురం రాజా కళాశాల' ఏర్పాటైన సంవత్సరం? **జ: 1884**

37. 1895లో గోదావరి జిల్లాల్లో స్త్రీ విద్యావ్యా ప్తికి అనేక పాఠశాలలు నెలకొల్పినవారు?

**జ: మొసలికంటి రామచాయమ్మ**

38. గంజాం జిల్లా 'పర్లాకిమిడి' ప్రాంత సవరలు 1857లో బ్రిటిష్ వ్యతిరేక తిరుగు బాటును ఎవరి నాయకత్వంలో చేశారు?

**జ: దండసేనుడు**

39. కంపెనీ పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన పర్లాకిమిడి జమీందార్ ఉద్యమానికి నాయ కత్వం వహించినవారు?

**జ: నారాయణదేవ్**

40. బ్రిటిషర్లకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన గంజాం జిల్లా 'గుమ్‌సూర్' జమీం దారు? **జ: రాజా కిషన్ భంజ్**

41. రాయలసీమ ప్రాంతంలో ప్రభుత్వాన్ని ధిక్కరించిన 'పాలెగాండ్ర తిరుగుబాటు' అణచివేసినవారు?

**జ: థామస్ మన్రో**

42. 1803లో చిత్తూరు జిల్లా ప్రాంతంలోని పాలెగాళ్లు కంపెనీ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమం లేవనెత్తారు. దాని నాయకుడు?

జ: **నాగేటి పాలెగాడు**

43. 'ద్విబాషీలు' అంటే ఎవరు?

జ: **అనువాదకులు**

44. 'రాజమండ్రి సెంట్రల్ జైలును' ఏ సంవత్స రంలో నిర్మించారు? **జ: 1864లో**

45. 1857 సిపాయిల తిరుగుబాటు ఉద్యమం కాలంలో హైదరాబాద్‌లోని బ్రిటిష్ రెసిడె న్సీపై దాడికి నాయకత్వం వహించిన వారు? **జ: తుర్రెబాజ్‌ఖాన్**

46. 1861లో విక్టోరియా రాణి 'స్టార్ ఆఫ్ ఇండియా' అనే బిరుదును ఏ నిజాం నవాబుకు ప్రధానం చేసింది?

జ: **ఐదో నిజాం అఫ్జల్ ఉద్దౌలా**

47. 1857 ఉద్యమం కాలంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి (పాళెగార్) ఎక్కడ నుంచి ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాడారు?

జ: **కర్నూలు జిల్లా నుంచి**

48. ఆంగ్లేయులతో వీరోచితంగా పోరాడిన కులకర్ణి నర్సింగరావుది ఏ ప్రాంతం?

జ: **పాలమూరు(మహబూబ్‌నగర్ జిల్లా)**

49. 1857లో ఆంగ్లేయులకు వ్యతిరేకంగా 'కడప నుంచి' జీహాద్ (పవిత్ర యుద్ధం) ప్రకటించిన నాయకుడు?

జ: **షేక్ పీర్ సాహెబ్**

50. ఆదిలాబాద్ జిల్లాలో 1857 ఉద్యమం కాలంలో ఆంగ్లేయులకు వ్యతిరేకంగా 'గోండులు' జరిపిన పోరాటానికి నాయ కుడు?

జ: **రామ్‌జీ**

## గత పరీక్షల్లో అడిగిన ప్రశ్నలు

1. భారతదేశంలో బ్రిటిషర్లు ప్రథమ స్థావరాన్ని ఎక్కడ నిర్మించుకున్నారు?

జ: **సూరత్** (గ్రూప్ 2, 2003)

2. 'కోరమండల్' తీరం నుంచి వచ్చివారి ప్రధాన ఎగుమతి? (గ్రూప్ 2, 2003)

జ: **చేనేత సరుకు**

3. మొగలులకు 'శివాజీ' ఇరవై మూడు కోట లను ఏ సంధి ప్రకారం అప్పగించాడు?

జ: **పురంధర్** (గ్రూప్ 2, 2003)

4. 1857కి పూర్వం, ఒరిస్సాలో 'పాయక్ తిరుగుబాటు' ఎప్పుడు జరిగింది?

జ: 1804-1805 (గ్రూప్ 2, 2003)

5. వీటిలో 'గిరిజనుల' తిరుగు బాటు కానిది? (గ్రూప్ 2, 2003)

1)కోల్ 2) ఖోండు 3) గడ్కారి 4) సంతాల్

జ: **గడ్కారి**

6. హైదరాబాద్ స్టేట్ ఏర్పడిన సంవత్సరం?

జ: **క్రీ.శ. 1724లో** (గ్రూప్ 1, 2003)

7. వీటిలో 'మహమ్మద్ కులీకుతుబ్‌షా' నిర్మించనిది? (గ్రూప్ 1, 2003)

1) గోల్కొండ 2) హైదరాబాద్ నగరం

3) చార్మినార్ 4) జామా మసీదు

జ: **గోల్కొండ**

8. ఆంగ్లేయుల 'ఈస్టిండియా కంపెనీ' స్థాప నకు అనుమతి ఇచ్చినవారు?

జ: **ఎలిజబెత్ I** (ప్రిలిమ్స్ 1999)

9. 'ఆంధ్ర మహిళా సభ' స్థాపించినవారు?

జ: **దుర్గాబాయి దేశ్‌ముఖ్**

(సివిల్స్ ప్రిలిమ్స్ 2002)

10. ఈస్ట్ ఇండియా వర్తక సంఘంలో సైన్య స హకార ఒప్పందానికి అంగీకరిస్తూ మొదట సంతకం చేసిన స్వదేశీ సంస్థా నం?

జ: **హైదరాబాద్** (గ్రూప్ 2, 2008)

11. మచిలీపట్నంలో జాతీయ కళాశాలను స్థాపించిన సంవత్సరం?

జ: **1907లో** (గ్రూప్ 2, 2008)

12. ఆంధ్రదేశ చరిత్రలోని 'పద్మనాభ యుద్ధం' జరిగిన సంవత్సరం?

జ: **క్రీ.శ. 1794** (గ్రూప్ 1-1994, 2001)

13. 'మహమ్మద్ కులీ కుతుబ్‌షా' గోల్కొండ సింహాసనాన్ని అధిష్టించిన సంవత్సరం?

జ: **క్రీ.శ. 1580** (గ్రూప్ 1, 2001)

14. ఏ మొగల్ పాలకుడిని ఓడించి, నిజాం- ఉల్-ముల్క్ మొదటి హైదరాబాద్ నిజాం అయ్యాడు? (గ్రూప్ 1, 2001)

జ: **ముబారిజ్ ఖాన్**

15. జాతీయ పతాకం తయారు చేసిన తెలుగు వ్యక్తి? (గ్రూప్ 1, 2001)

జ: **పింగళి వెంకయ్య**

16. స్వాతంత్ర్య సంగ్రామ సమయంలో ఆంధ్రాలో పన్నుల నిరాకరణోద్యమంతో సంబంధం ఉన్న ప్రదేశం?

**జ: పెదనందిపాడు** (గ్రూప్ 1, 2001)

17. 'హోమ్‌రూల్' ఉద్యమకర్త?

**జ: అనీబిసెంట్** (గ్రూప్ 1, 2001)

18. రాజమండ్రిలో సాంఘిక సంస్కర ణోద్యమ మండలిని స్థాపించినవారు?

**జ: కందుకూరి వీరేశలింగం (గ్రూప్ 1,1995)**

19. 'డచ్ తూర్పు ఇండియాకు' సంబంధిం చిన రేవు?

**జ: పులికాట్** (గ్రూప్ 1, 1995)

20. హైదరాబాద్ ఆరో నిజాం?

**జ: మహబూబ్ అలీపాషా** (గ్రూప్ 1, 1995)

21. భారత నౌకాదళంలో తిరుగుబాటు ఎప్పుడు జరిగింది? (గ్రూప్ 1, 1995)

**జ: 1946**

22. భారతదేశంలో బ్రిటిష్ పాలనకు పునాది వేసిన యుద్ధం? (గ్రూప్ 1, 1994)

**జ: ప్లాసీ యుద్ధం**

23. 1905 ప్రాముఖ్యం? (గ్రూప్ 1, 1994)

**జ: బెంగాల్ విభజన**

24. చీరాల-పేరాల ఉద్యమం సందర్భంగా దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నెలకొల్పిన గ్రామం?(గ్రూప్ 1, 1994)

**జ: రామ్ నగర్**

25. హైదరాబాద్ 'సాలార్‌జంగ్' మ్యూజి యంలో ప్రదర్శిస్తున్న వస్తువులను ప్రధా నంగా సేకరించిన వ్యక్తి?

**జ: మూడో సాలార్‌జంగ్** (గ్రూప్ 1, 1994)

26. కింది వారిలో ఎవరికి 1857 నాటి 'తిరుగుబాటు'తో సంబంధం లేదు? (గ్రూప్ 2, 2003)

1) లక్ష్మీబాయి 2) తాంతియా తోపే

3) నానాసాహెబ్

4) మొదటి బహదూర్ షా

**జ: మొదటి బహదూర్ షా**

27. 1857 నాటి తిరుగుబాటును 'భారత స్వాతంత్ర్య సంగ్రామం'గా వర్ణించిన వారు? (గ్రూప్ 2, 2003)

**జ: వి.డి.సావార్కర్**

28. 'లాంకషైర్ నూలు వస్త్రాలు' ప్రథమంగా భారతదేశంలో ప్రవేశపెట్టిన సంవత్సరం?

**జ: 1786లో** (గ్రూప్ 2, 2003)

29. భారతదేశానికి మొదటి గవర్నర్ – జనరల్? (గ్రూప్ 2, 2003)

జ: **వారన్ హేస్టింగ్స్**

30. 'తుర్రేబాజ్‌ఖాన్‌కు' 1857లో ఏ ప్రాంతంలో జరిగిన తిరుగుబాటుతో సంబంధం ఉంది? (గ్రూప్ 1, 1995)

జ: **హైదరాబాద్‌లో**

31. 'మొదటి రైతు సంఘాన్ని' గుంటూరులో స్థాపించిన వ్యక్తి? (గ్రూప్ 1, 1995)

జ: **ఎన్.జి.రంగా**

SAKSHI